విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 30, నవంబర్ 2022

వైభవంగా కల్యాణోత్సవం

విశాలాంధ్ర- ఉరవకొండ: పట్టణంలో స్థానిక సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండువగ జరిగింది. సుబ్రమణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం స్వామి వారి మూల విరాట్ కు విశేష అలంకరణ చేశారు. మధ్యాహ్నం అభిజిత్ లగ్నం నందు శ్రీవల్లి, దేవసేన సహిత సుబ్రమణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణయ్య, చైర్మన్ కరిబసప్ప,సభ్యులు విజయలక్ష్మి, సుబ్బలక్ష్మి, బండారువేమన్న, శంకరయ్య, ఆలయ అర్చకులు దివాకర్ శర్మ, నాగరాజు శర్మ, కేకే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతులకు చేసింది శూన్యం

విశాలాంధ్ర-కూడేరు: వైసీపీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెబుతూ రైతులను నట్టేట ముంచిందని ఏపీ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున అన్నారు. మంగళవారం కూడేరు లోని సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. బి గోపాల్ అధ్యక్షతన రైతు సంఘం తాలూకా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో 30 సంవత్సరాలుగా పంటల పండక. మరింత అప్పుల ఊబిలోకి పోయారన్నారు. జిల్లాలో 12 లక్షల 50 వేల ఎకరాల్లో ఈక్రాప్ బుకింగ్ చేసి, పంటలు నష్టపోతే అధికారులు మాత్రం తొమ్మిది వేల ఎకరాల్లో పంట నష్టపరిహారం జరిగిందని చెబుతున్నారు. ఇందులో పంట నష్ట పరిహారం 3800 రైతులకు మాత్రమే అందింది అన్నారు. అది కూడా 3.82 కోట్లు జిల్లాకు వచ్చిందన్నారు. 15 నుంచి 20 కోట్లు నష్టపోతే కేవలం కంటి తుడుపు చర్యగా 3.2 రెండు కోట్లు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందు, కార్యదర్శి చెన్నప్ప యాదవ్, జిల్లా నాయకులు మక్బుల్, తాలూకా కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, మండల కార్యదర్శి నారాయణమ్మ, సహాయ కార్యదర్శి నారాయణప్ప, నబీ సాహెబ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమణ, సీనియర్ నాయకుల రమణ, శ్రీరాములు, వెంకటేష్, కాసిం పీరా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తాలూకా కమిటీ ఎన్నిక

మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాలూకా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కురుకుంట మనోహర్, అధ్యక్షుడిగా సుల్తాన్, గౌరవాధ్యక్షులుగా ముట్టాల శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా నాగరాజు, సహకార దర్శులుగా మహీపతి, శ్రీధర్, సభ్యులుగా నారాయణమ్మ, రామకృష్ణ, మల్లికార్జున, ప్రసాద్, రమేష్, నబి రసూల్ ఎన్నుకున్నారు.

లింగ వివక్షతపై అవగాహన

విశాలాంధ్ర-విడపనకల్లు: లింగ వివక్షత నిర్మూలించడానికి మరియు సమాజంలో దీనిపై అవగాహన కలిగించడానికి ప్రభుత్వం పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని మండల ఎంపిపి కరణం పుష్పవతి భీంరెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ వివక్షత నిర్మూలించడంలో ప్రస్తుత సమాజంలో ఎవరైనా ఉన్నారు అంటే దేశంలోనే అది మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిఅన్నారు. ఎందుకంటే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, డైరెక్టర్లు, చైర్మన్లు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ 50 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుశీల, ఉప సర్పంచ్ పార్వతి, పంచాయతీ కార్యదర్శి శిల్ప, ఐకెపి సిబ్బంది తిమ్మారెడ్డి, హెల్త్ డిపార్ట్మెంట్ సుగుణ, ఉమాశంకర్ పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో 8 మందికి గాయాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలో పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. దాడి చేసి 8 మందిని తీవ్రంగా గాయపరిచింది. మంగళవారం పట్టణంలోని పాత స్టేట్ బ్యాంక్ సమీపంలో, పంచాయతీ కార్యాలయం వద్ద దారిలో పోతున్న వ్యక్తులను తీవ్రంగా గాయపరిచింది. వారందరూ కూడా ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారులో లత్తవరం గ్రామానికి చెందిన జగనాథ్, ఇంద్రావతి గ్రామానికి చెందిన రవీంద్ర, హెూతురు గ్రామానికి చెందిన రమేష్, ఉరవకొండ పట్టణానికి చెందిన రఘు, జైను, కౌసర్ మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు.

హమాలీలకు కూలీ రేట్లు పెంచాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఐ ఎమ్ ఎఫ్ ఎల్ గోడౌన్ లో పనిచేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కరించాలని హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణుడు డిమాండ్ చేశారు. ఐ ఎమ్ఎఫ్ఎల్ బేవరేజెస్ హమాలీ వర్కర్స్ యూనియన్ల జెఏసి రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం బెవరేజేస్ గోడౌన్ ఎదుట హమాలీలతో కలసి నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణుడు మాట్లాడుతూ బేవరేజ్ హమాలీలకు ఎగుమతి, దిగుమతి కూలికేట్లు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. నాయకులు రమేష్,దాసు,జయరాం,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిదిలోని రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు మంగళవారం అన్నదానం నిర్వహించారని ఆశ్రమ నిర్వహకురాలు

కృష్ణవేణి తెలిపారు. కుండా నరసింహులు 11వ వర్ధంతి సందర్భంగా భార్య కుండా చౌడమ్మ, కుమారుడు లక్ష్మీనారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. కాలవ శ్రీనివాసులు, సంజీవ నాయుడు, ఆంజనేయులు, శ్రీధర్, రాజు, కాల్వ జనా తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-విడపనకల్లు: వైఎస్సార్ ఫ్యామిలీ ఫిజీషియన్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి చైతన్య లక్ష్మీ పేర్కొన్నారు. మంగళవారం ఫ్యామిలీ ఫీజీసియన్ కార్యక్రమంలో భాగంగా పోలికి గ్రామంలో వైద్యాధికారి చైతన్య, లక్ష్మీ వైద్య పరీక్షలు నిర్వహించి పేషంట్స్ లకు రక్త పరీక్షలు చేసి వైద్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాగశంకర్, ఎం ఎల్ హెచ్ పి సరస్వతి, ఆరోగ్య కార్యకర్తులు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలకు నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల కి నిధులు కేటాయించి కళాశాల నిర్మాణ పనులు ప్రారంభించి, రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలని రాయదుర్గం ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు అంజి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖర్లతో ఆయన సోమవారం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మొదలైన హీరేహాళ్ మండలం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వివిధ రకాల ఉద్యమాలు చేసినా ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. కళాశాల సమస్యలు తీరిచ్చి శాశ్వతంగా భవనాలు ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలు వారిగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

విద్యార్థులకు సౌకర్యంగా బస్సులు నడపండి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: గ్రామీణ ప్రాంతాల నుంచి పాఠశాలలు కళాశాలలకు వచ్చే విద్యార్థులకు సౌకర్యంగా ఆర్టిసి బస్సులు నడపాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కళ్యాణదుర్గంలోని ఆర్టీసీ డిపో గేట్ ఎదుట ధర్నాకు దిగిన ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సాయికుమార్ నాయక్ మాట్లాడుతూ కళాశాలకు పాఠశాలకు సమయానికి విద్యార్థులు రాకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని సమస్యలు గుర్తించి ప్రభుత్వ అధికారులు ఆర్టీసీ యాజమాన్యానికి ఆదేశాలు ఇచ్చి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో విద్యార్థి నాయకులు సుదీప్, రాజశేఖర్, అభి, రఘు, నిఖిల్ , అమరేష్ , బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

రక్తనిధి కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని రాయ్ సాహెబ్ మిడతల హంపయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రూ.40 లక్షల వ్యయంతో ఏపి వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త నిధి(బ్లడ్ బ్యాంక్) కేంద్రాన్ని గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరంఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్. భవాని,ఆర్డీఓ కె.రవీంద్ర, డిసిహెచ్ఎస్ డాక్టర్. కృష్ణవేణి,వైస్ చైర్ పర్సన్లు నైరుతి రెడ్డి, మైమున్,ఆసుపత్రి సూపరిండెంట్ హరి ప్రసాద్, గుంతకల్లు డిఎస్పి నర్సింగప్ప తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలు ఇవ్వండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రభుత్వం గుర్తించి కౌలు రైతు గుర్తింపు కార్డులను మంజూరు చేసిన రైతులందరికీ కూడా బ్యాంకర్లు పంట రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, కార్యదర్శి మురళి పేర్కొన్నారు. మంగళవారం ఉరవకొండ పట్టణంలో కౌలు రైతులతో కలిసి వారు యూనియన్ బ్యాంక్ మేనేజర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2019 కౌలుదారు చట్టం ప్రకారం సిసిఆర్ కార్డులు మంజూరైన కౌలు రైతులకు బ్యాంకు రుణాలతో పాటు పంట నష్టపరిహారం, రైతు భరోసా పథకం కూడా వర్తింప చేయాలని, నిబంధనలు ఉన్నప్పటికీ వీటిని ఎక్కడ కూడా అమలు చేయడం లేదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 56వేల మంది కౌలు రైతులు ఉన్నారని, అయితే ప్రభుత్వం మాత్రం కేవలం2630 రైతులకు మాత్రమే గుర్తించి కౌలు రైతు కార్డులు మంజూరు చేసిందన్నారు. వీరికి కూడా సరైన న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా

బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు స్పందించి గుర్తింపు కలిగిన కౌలు రైతులకు అన్ని విధాల న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి, సిద్ధప్ప, వన్నూరు స్వామి, రంగప్ప ఆంజనేయులు, మల్లికార్జున పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల నగర మహాసభ

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: సీపీఐ అనుబంధం నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర మహాసభ జిల్లా కేంద్రంలో మంగళ వారం అట్టహాసంగా నిర్వహించారు.కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో నాయీ బ్రాహ్మణ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బాలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి నాయి బ్రాహ్మణులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు.రాజకీయ,సామాజిక పరంగా నాయీ బ్రాహ్మణులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు.అనంతరం నూతన కమిటీని ఏకగ్రవంగా ఎన్నుకున్నారు.నాయి బ్రాహ్మణ సమాఖ్య నగర గౌరవాధ్యక్షుడుగా నారప్ప,నగర అధ్యక్షుడుగా గోవిందరాజులు,కార్యదర్శిగా పాలచర్ల రవి కుమార్, సహాయ కార్యదర్శిగా ఈశ్వరయ్య, ఉపాధ్యక్షుడులుగా వెంకీ, అశ్వర్థనారాయణ,కోశాధికారిగా ఆదినారాయణ, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి హరికృష్ణ, నాయీ బ్రాహ్మణ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బాలయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు నాగప్ప, అధిక సంఖ్యలో నాయీ బ్రాహ్మణులు పాల్గొన్నారు.

నష్టపరిహారంలో జిల్లా రైతాంగానికి అన్యాయం

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించిన రైతు నష్ట పరిహారంలో అనంతపురం జిల్లా రైతాంగానికి అన్యాయం జరిగిందని సీపీఐ

అనుబంధం ఏపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామక్రిష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళ వారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో 33వేల 5 వేల నాలుగు వందల మంది రైతులు 12 లక్షల 54 వేల 971 ఎకరాల్లో ఈ క్రాప్ అధారంగా ఖరీఫ్ సాగులో ఉన్నారని లెక్కలు చూపించారన్నారు.ఇందులో 3,392 మంది రైతులు అధిక వర్షాలుతో నష్టపోయారని 4.83 కోట్ల మాత్రమే పరిహారము ప్రకటించారన్నారు. నష్టపోయిన ప్రతిరైతుకు ఏకరాకు 25 వేల రూపాయలు పరిహారం చెల్లించాలని, కాయకూరలు,ఉద్యాన పంటల రైతులకు ఏకరాకు 50 వేలు ఇవ్వాలని,సున్నావడ్డి రాయితీ మొత్తాన్ని లక్ష రూపాయలనుండి 3 లక్షల కు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామక్రిష్ణ,నాయకులు బండి వెంకటరాముడు,రాము తదితరులు పాల్గోన్నారు

12 వేల మందికి ఉపాధి కల్పించే ...
జాకీ దుస్తుల పరిశ్రమను లూటీ పరిశ్రమ అనడానికి సిగ్గుండాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్.

విశాలాంధ్ర అనంతపురం అర్బన్. కరువు జిల్లాలో 12 వేల మంది నిరుద్యోగలకు ఉపాధి కల్పించే జాకీ దుస్తుల పరిశ్రమను లూటీ పరిశ్రమ అనడానికి రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కి సిగ్గుండాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ విమర్శించారు. రాప్తాడు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి 10 కోట్ల రూపాయలు డిమాండ్ చేయడంతోనే జాకీ దుస్తుల పరిశ్రమ వెనక్కు వెళ్లిందని, ఈ అంశంపై మాట్లాడిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను కించపరిచేలా మాట్లాడటం, ఎమ్మెల్యే సోదరుడు తోపుదుర్తి చందు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహా ఆయన తనయుడు నారా లోకేష్ బాబు ను చంపుతామని బెదిరించడం తదితర అంశాలపై సీపీఐ జాఫర్ ఆపార్టీ నాయకులు,వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలసి మంగళవారం జిల్లా కేంద్రంలోని డిఐజి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ముందుగా అఖిల పక్ష నాయకులు ర్యాలీగా బయలుదేరి డిఐజి కార్యాలయానికి చేరుకున్నారు. డిఐజి లేకపోవడంతో కార్యాలయ అధికారికి ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ జాకీ దుస్తుల పరిశ్రమ లూటీ పరిశ్రమ అయితే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ పరిశ్రమను ఎలా ఆహ్వానిచాడో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. కోట్ల రూపాయలు ముడుపులు ఇవ్వలేదని జాకీ పరిశ్రమ యాజమాన్యాన్ని బెదిరించి పరిశ్రమ లేకుండా చేశారని తద్వారా జిల్లాలో మరే ఇతర పరిశ్రమలు రావడానికి భయపడేలా చేశారని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆయన సోదరుడు చందు పై సుమోటో కేసు నమోదు చేయాలంటూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ సీఎం జగన్ కు లేఖ వ్రాశారని గుర్తు చేశారు. వైసిపి నాయకుల

బెదిరింపులతోనే కియా పరిశ్రమకు సంబంధించిన అనుబంధ పరిశ్రమలు జిల్లాకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, ఆయన సోదరుడు తోపుదుర్తి చందు పై చర్యలు తీసుకోవాలని డిఐజి ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ.రాప్తాడు కన్వీనర్ కొండప్ప, నాయకులు నారాయణస్వామి,రమణ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు శంకర్, గోవింద్,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు,రామకృష్ణ, కేశవ రెడ్డి,రమణ, నగర సహాయ కార్యదర్శి అల్లిపిరా, ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయస్వామి, ఎ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆనంద్ కుమార్,సంతోష్ కుమార్, ఎ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుడు రాజేష్, ఏపి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతి,నాయకులు నాగరాజు, శ్రీకాంత్, రమేష్, రవీంద్ర,జయలక్ష్మి,ఎల్లుట్ల నారాయణస్వామి,ధనుంజయ, బంగారు బాష, కృష్ణుడు ఆపార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బోగస్ ఓట్లపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో సరైన ఆధారాలు చెప్పకుండా ఓటు హక్కు పొందిన వారిని గుర్తించి తక్షణం జాబితా నుంచి తొలగించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు మంగళవారం కళ్యాణదుర్గం ఆర్డీవోకు ఈ మేరకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి నరసింహులు, పట్టణ కార్యదర్శి ఓంకార్ ,సహాయ కార్యదర్శి బుడెన్ లు వినతి పత్రం అందించారు . పిఎస్ నెంబర్ 81 లో 209 ఓట్లు నమోదైతే అందులో 57 మంది ఓటర్ల వివరాలపై అనుమానాలు ఉన్నాయని వాటి పైన పూర్తిస్థాయిలో విచారణ జరపాలన్నారు. ప్రభుత్వానికి ఉపాధ్యాయులు మద్దతు లేదని నకిలీ ఓటర్లతో ఎన్నికలకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నదన్నారు . బోగస్ ఓట్లను నమోదు చేసేందుకే డీఈఓ శామ్యూల్ ను రాత్రికి రాత్రి బదిలీ చేశారన్నారు. వందల మంది

ప్రభుత్వ ఉపాధ్యాయుల ఓటర్లను రిజెక్ట్ చేయడం వెనుక ప్రభుత్వ హస్తం ఉందన్నారు . విచారణ జరిపి నకిలీ ఓటర్లను తొలగించాలని లేనిపక్షంలో పోరాటం కొనసాగిస్తామన్నారు.

చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్రానికి ఏం చేస్తాడు?

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: సీఎం జగన్మోహన్ రెడ్డి చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తాడని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరావు చౌదరి ఎద్దేవా చేశారు. మంగళ వారం ఆయన వ్యక్తిగత కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పా టు చేసి వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు జగన్‌కు చంప పెట్టుగా మారిందని, స్వయానవా వివేకానంద కూతురు ఈ రాష్ట్రంలో న్యాయం జరగదని, సొంత వారు అడ్డుపడుతున్నారని, సుప్రీంకోర్టును

ఆశ్రయించగా విచారించిన సుప్రీంకోర్టు తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేసింది. మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య జగన్ చిచ్చు పెట్టడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నాయకులు శివ శంకర్, డీకే ‿మాంజనేయులు, పాలమండ్ల తిప్పారెడ్డి, రాయల శ్రీనివాసులు, గోళ్ళ వెంకటేశులు, గాజుల శ్రీరాములు ,గోవింద్ రెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి పరామర్శ

విశాలాంధ్ర -శింగనమల: రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఎంపీటీసీ కుల్లాయప్పను ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు కే.రామలింగారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మంగళవారం పరామర్శించారు. వైద్యులను సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దాసరి గంగాధర్, రైతు విభాగం పార్లమెంటు అధికార ప్రతినిధి తిప్పన్న, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహకకార్యదర్శి బండి పరుశురాం, వాణిజ్య విభాగం కార్యదర్శి దేరంగుల శంకరయ్య పాల్గొన్నారు.

అయ్యంపల్లిలో ఎలుగుబంటి హల్‌చల్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా కంబదూరు మండలం అయ్యంపల్లి గ్రామంలో సోమవారం రాత్రి ఎలుగుబంటి హల్చల్ చేసింది. ఇక్కడికి సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి తరచూ ఎలుగుబంట్లు గ్రామంలో ప్రవేశిస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామం మధ్యలోని ఆంజనేయుని దేవాలయ ప్రాంగణంలో సోమవారం రాత్రి ఎలుగుబంటి ప్రవేశించి స్థానికులను మరింత భయాందోళనకు గురిచేసింది. ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులకు తెలిపామని స్థానికులు చెప్పారు.

ఘనంగా ఎమ్మెల్యే వైవిఆర్ జన్మదినం

విశాలాంధ్ర-గుంతకల్లు: నియోజకవర్గ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి జన్మదిన వేడు కలను వైకాపా నాయకులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున అభిమానులు వివిధ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం కసాపురం గ్రామంలోని నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వైవిఆర్ తన జన్మదినాన్ని పురస్కరిం చుకుని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా ఎమ్మెల్యేను ఆశీర్వదించారు.

ఆన్‌లైన్‌లో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటు జాబితా

విశాలాంధ్ర-గుంతకల్లు: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గంలోని పట్టభద్రులు ఉపాధ్యాయులు ఓటరు జాబితాలో ఓటు హక్కు నమోదు దరఖాస్తులను పరిశీలించకోవాలని తాహశీల్దార్ బి.రాము మంగళవారం పత్రికలలో విడుదల చేశారు. ఎమ్మెల్సీ ఓటర్ జాబితాను తయారుచేసి ఆన్లైన్లో పెట్టడం జరిగిందని తెలిపారు.ఓటు హక్కు కోసం(ఫారం18) సంబంధించి పట్టభద్రుల ఓటర్లు గుంతకల్లు-4984,గుత్తి- 3106,పామిడి- 1560 మొత్తం- 9650 ఓటర్లు ఉన్నారన్నారు. ఫారం19 ఉపాధ్యాయులు ఓటర్లకు సంబంధించి మండలం వారీగా ఓటరు జాబితాలో నమోదయిన ఓటర్ల సంఖ్య గుంతకల్లు - 357, గుత్తి-182, పామిడి-55, మొత్తం-594 ఓటర్లను అర్హతలు బట్టి జాబితా తయారు చేయడం జరిగిందని అన్నారు. ఓటరు జాబితాపై దరఖాస్తు దారులకు కానీ ఎవరి కైనా ఏవైన అభ్యంతరాలు ఉన్నా ఏఈఆర్డీను సంప్రదింపులు చేయాలన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించండి

విశాలాంధ్ర-విడపనకల్లు: పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం విడపనకల్ పోలీస్ స్టేషన్ ను గుంతకల్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ యు. నరసింగప్ప గసందర్శించి విడపనకల్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను కలియ తిరిగి స్టేషన్ శుభ్రత గురించి ఆరా తీశారు. ప్రస్తుతం బాగా ఉంది, ఇలాగే కొనసాగించాలని తెలియజేశారు. తర్వాత పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను అడుగగా యస్ఐ సురేష్ బాబు పలు వివరాలు క్షుణ్ణంగా తెలియజేశారు. రికార్డులు, కేసుల విచారణ మరియు పోలీస్ స్టేషన్ పరిశుభ్రతల పనితీరు విషయంలో సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం సిబ్బంది బాగోగులు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యస్ఐ సురేష్ బాబు, ఏయస్ఐ దీన్ దాయల్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'కియా సీపీఓ'ను ఆరంభించిన కియా ఇండియా

విశాలాంధ్రబ్యూరోఅనంతపురం: దేశంలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న కారు తయారీదారులలో ఒకటి, తమ ధృవీకరించబడిన ప్రీ-ఓన్డ్ కార్ వ్యాపారం 'కియా సీపీఓ' ఆరంభాన్ని తమ కస్టమర్స్ కోసం ప్రకటించింది. ప్రత్యేకమైన కియా సీపీఓ అవుట్ లెట్స్ తో, కంపెనీ కొత్త కారును కొనుగోలు చేసే అనుభవానికి అనుగుణంగా కస్టమర్స్ కు ఆధునిక కాలం అనుభవాన్ని అందించడానికి ఉద్దేశ్యించింది, ఇది కస్టమర్స్ ప్రీ-ఓన్డ్ కార్స్ ను విక్రయించడానికి, కొనడానికి లేదా ఎక్స్ ఛేంజ్ చేయడానికి అవకాశం ఇస్తుంది, ఇబ్బందిరహితమైన యాజమాన్యం బదిలీలు మరియు అనుకూలమైన ఫైనాన్స్ ఆప్షన్స్ యొక్క మద్దతు కూడా లభిస్తుంది. దేశంలో సేల్స్ కార్యకలాపాలను ఆరంభించిన నాటి నుండి కేవలం మూడేళ్లల్లోనే ధృవీకరించబడిన ప్రీ-ఓన్డ్ కార్ వ్యాపారాన్ని ఆరంభించడం, ఆ విధంగా చేయడానికి కియాను అత్యంత వేగవంతమైన ఓఈఎంలలో ఒకటిగా చేసింది.

భూ కబ్జాను నిరూపించకపోతే ఆందోళన చేస్తాం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని 153సర్వే నెంబర్‌లో ప్రభుత్వ పరంబోకు భూమిని ఖబ్జా చేశారని, ఆరోపణలు రావడంపై టిడిపి నాయకులు మంగళవారం ఖండించారు. బొమ్మనహాళ్‌కు చెందిన తెలుగుదేశంపార్టీకి చెందిన దివంగత సమితి ప్రెసిడెంట్ పయ్యావుల రామప్పకుమారులు హనుమంతప్ప, మోహన్‌బాబులు భూఖబ్జాకు పాల్పడ్డారని వచ్చిన ఆరోపణలపై టిడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి,

జగనాథ్‌రెడ్డిలు ఖండించారు. పయ్యావుల మోహన్ బాబుతో కలిసి బొమ్మనహాళ్‌లో పయ్యావుల రామప్ప స్వగృహంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. పయ్యావుల రామప్ప 102ఏళ్ల చరిత్రలో సహాయ సహకారాలు, దానధర్మాలు చేశారని, లక్షలాది రూపాయలు విలువచేసే భూములను ప్రభుత్వ కార్యాలయాలకు దానంగా ఇచ్చారని, ఒక్కొరి నుండి ఆశించింది ఏమీ లేదని అలాంటి కుటుంబానికి కబ్జాలు చేసేంత కర్మ పట్టలేదన్నారు. నాలుగు రోజుల క్రితం ఆకాశరామన్న ఉత్తరాలతో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడం, పత్రాకల్లో రాయించడం సమంజసం కాదన్నారు. లక్షలాది రూపాయలను విలువచేసే భూములను ప్రభుత్వ భవనాలకు దారదత్తంచేసిన కుటుంబం అని గుర్తు చేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 30, నవంబర్ 2022

పీజీ సెట్‌లో కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఇటీవల పీజీ సెట్ లో వివిధ యూనివర్సిటీ కు చెందిన విద్యార్థులు పరీక్షలను రాయడం

జరిగింది. ఈ పీజీ సెట్ ప్రవేశ పరీక్షలో పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను పెంచి మంచి ఔన్నత్యాన్ని తీసుకొని వచ్చారని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాలలో ఎం కామ్ లో.. కె. చైతన్య, ఎంసీఏ విభాగంలోఈ. మంజునాథ్, జి. నవీన్ కుమార్, ఏ. అనిల్ కుమార్, ఎస్. దాదా కలందర్, ఎం. రామాంజనేయులు, ఎం. మోహన్ కృష్ణ, జి. గణేష్ లు మొత్తం 9 మంది విద్యార్థులు ప్రతిభ చాటడం జరిగిందన్నారు. అనంతరం ఈ ప్రవేశిక పరీక్షల్లో ప్రోత్సహించిన కామర్స్ అధ్యాపక బృందమునకు, ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు వారు తెలియజేశారు. కళాశాల తరపున మా తోడ్పాటు తప్పక ఉంటుందని తెలియజేశారు.

శాంతిభద్రతల పరిరక్షణలో పటిష్ట చర్యలు చేపట్టాలి

ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్

విశాలాంధ్ర-పుట్టపర్తి : శాంతి భద్రతల పరిరక్షణలో పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లావ్యాప్తంగా నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ లపై నిఘా పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే పిటీషనర్స్ పట్ల మర్యాదగా వ్యవహరించి త్వరితగతిన సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. మహిళలపై జరిగే నేరాలను కట్టడి చేయడంతో పాటు ఈ నేరాల్లో వేగవంతంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫోక్సో, తదితర కేసుల్లో అలసత్వం ఉండరాదన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీపడకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. నిందితుల అరెస్టుల విషయంలో నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలన్నారు. చట్టాలు అనుసరించి మాత్రమే నిందితులను అరెస్టు చేయాలన్నారు. ఏమాత్రం అతిక్రమించినా చర్యలు తప్పవన్నారు. అక్రమ నిర్బంధం, తదితర చట్ట విరుద్ధమైన పనులు చేయరాదన్నారు. నిందితుల అరెస్టు సందర్భంగా తీసుకోవాల్సిన చట్టపరమైన సూచనలు వివరించాలన్నారు. ముఖ్యంగా ఇసుక జిల్లా దాటరాదని, కర్నాటక మద్యం జిల్లాలోకి ప్రవేశించరాదన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే స్పందన పిటీషనర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ప్రజల సమస్యలను విని సత్వరమే పరిష్కరించాలన్నారు. ఫ్యాక్షన్ కట్టడికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఫ్యాక్షనిస్టులు, వారి అనుచరుల కదలికలుపై నిరంతర నిఘా పెట్టాలన్నారు. శాంతిభద్రతల

పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాలు, మహిళల రక్షణ ముఖ్యంగా భావించాలన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో జరుగుతున్న నేరాలుపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. రోడ్డు భద్రతపై దృష్టి పెట్టి రోడ్డు ప్రమాదాలు నివారించాలన్నారు. పోలీసు విధుల్లో పారదర్శకత, అంకితభావం, నిష్పక్షపాతం ముఖ్యమన్నారు. అప్పుడే పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెరుగుతుందన్నారు. పోలీసును ఉద్యోగంగా కాకుండా సేవగా భావించి ప్రజలకు సేవ చేయాలని ఎస్పీ సూచించారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ కేవీ రామకృష్ణ ప్రసాద్, యస్ బి డి యస్ పి ఉమ మహేశ్వర రెడ్డి , డి సి అర్ బి సీఐ సుబ్బారావు, వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లాలోని పలువురు డీఎస్పీలు, పలువురు సి.ఐ లు, ఎస్ ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని స్థానిక గ్రంధాలయం ను మంగళవారం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి పి.రమ ఆకస్మికంగా వార్షిక తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. గ్రంధాలయ వారోత్సవాల నిర్వహణను పరిశీలించారు. తదుపరి సంతృప్తి వ్యక్తపరిచారు. పాఠకులకు అందుబాటులో వుండాలని మరియు పంచాయితీల నుండి రావలసిన సెస్సు వసూలుకు కృషి చెయ్యాలని గ్రం ధాలయ అధికారి మూడే బొజ్జే నాయక్‌కి ఆదేశించడమైనది.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని మైలేపల్లి గ్రామంలో ఉన్న కరుణ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసినట్టు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. చలికాలంలో ఆశ్రమంలో ఉన్న వృద్ధులు ఇబ్బంది పడుతున్నందున వాటిని గుర్తించి 15 మందికి దుప్పట్లు, వాకర్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బేకరీ నాయుడు, రామాంజనేయులు, మీడియా కోఆర్డినేటర్ సాయి ప్రసాద్, జస్వంత్, రమేషు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పేద ప్రజల అభివృద్ధి ప్రభుత్వము యొక్క లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భార్య కేతిరెడ్డి సుప్రియ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం 33వ వార్డులో గడపగడపకు అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరించడం జరిగింది. అనంతరం అక్కడి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని ఎమ్మెల్యే, అధికారుల ద్వారా పరిష్కరించడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, వార్డు కౌన్సిలరు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా కార్యకర్త మృతికి నివాళి

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని కురుబవాండ్ల పల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త అంజినప్ప(54)అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం

చనిపోయారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ మాధవ నాయుడు మాజీ సర్పంచ్ సోము ,చిన్నపోతన్న, త్రివేంద్ర నాయుడు, అంజినప్ప, రామంజినేయులు బుసప్ప, జయప్ప, వీరచిన్న ,గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగే స్వర, విజయ్, శివ, మురళి,సాయిలు ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

వాహనాలు బహిరంగ వేలం

విశాలాంధ్ర-పెనుకొండ: మంగళవారం పలు ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలను బహిరంగ వేలం వేయడం జరిగింది. వాహనాల వేల పాటను పుట్టపర్తి జిల్లా సెబ్ సిబ్బంది అధికారుల పర్యవేక్షణలో పెనుకొండ సిఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. అందులో 24 వాహనాలను విక్రయించామని, మూడు 3, 91,000 రూపాయలు అంచనా వేయగా 5,31 ,000 రూపాయలు వచ్చినట్లు సిఐ సుబ్బారెడ్డి తెలిపారు.

పనులను గుర్తించి అంచనాలు సిద్ధం చేయండి

విశాలాంధ్ర - అగళి : జాతీయ ఉపాధి హామీ పథకం కింద 2023 - 2024 ఆర్థిక సంవత్సరానికి గాను పనులను గుర్తించి అంచనాలు రూపొదించాలని, సహాయ పథక సంచాలకులు జయసింహ తెలిపారు.స్థానిక మండలపరిషత్ కార్యాలయం లో బుధవారం ఉపాధి హామీ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. మండలంలో ప్రతి కూలికి పనులు కల్పించి రోజుకు సగటున 257/- రూపాయలు కూలీ పడేలా చూడాలన్నారు. 2023-24 సంవత్సరమునకు సరిపడు కొత్త పనులు గుర్తించి, వాటికి సకాలంలో అంచనాలు వేయాలన్నారు. ఈ సమావేశంలో ఎపిఓ శివన్న, ఈసి శ్రీధర్, టెక్నికల్ అసిస్టెంట్లు దివాకర్, శ్రీనాథ్, దేవగిరి రమేష్, వెంకటప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్షణాలను అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్షణాలు ఉత్తమ

ఉపాధ్యాయులుగా ఎదిగి విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని డైట్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని డైట్ కళాశాల నందు ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ చాత్రో పాధ్యా యులు రెండు సంవత్సరాల శిక్షణ కార్యక్రమంలో తమ శిక్షణ పూర్తి చేసుకొని భవిష్యత్తులో విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్ది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదగాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక పోటీలు ఆకర్షించాయి ఈ కార్యక్రమంలో రూప , జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి , అధ్యాపకులు హరినాథ్ రెడ్డి, వెంకటేశ్వర్లు , అస్లాం భాష, సురేష్ బాబు, శ్రీనివాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన సుబ్రహ్మణ్య షష్టి పూజలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని ఎస్ఎల్వి మార్కెట్ పాత బస్టాండ్

వద్ద గల సుబ్రహ్మణ్యేశ్వర నాగుల కట్ట దేవాలయంలో మంగళవారం షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలను అర్చకులు విజయ్ కుమార్ శర్మ శంకర శర్మలు వేద మంత్రాలు మంగళ వాయిద్యాల, భక్తాదులు, దాతలు నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల చేత నాగ దేవతలకు క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, పుష్పయాగం, రుద్రాభిషేకమును చేయించడం జరిగిందని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో వేలాదిమంది భక్తాదులు, ఉదయము నుంచి మధ్యాహ్నం వరకు స్వామివారికి పూజలు చేయించి, తీర్థప్రసాదాలతో కార్యక్రమం ముగిసింది.

కొండను తవ్వి ఎలుకను పట్టారు

సామాజిక తనిఖీ ప్రజా వేదిక ఆసక్తికర విషయాలు

నాలుగు పంచాయతీలు రికవరీ లేదంట..!

పనులు జరిగింది రూ.2,575 కోట్లు

రికవరీ రూ. 21,523

విశాలాంధ్ర- బత్తలపల్లి: మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అధికారులు కొండను తవి వేలుకను పట్టినట్లు ప్రజలు నవ్వుకుంటున్నారు. మండలంలో 2021 -2022 సంవత్సరాలలో జరిగిన పనులలో నాలుగు పంచాయతీల్లో ఒక్క రూపాయి కూడా రికవరీ లేదని అధికారులు నివేదిక నివేదికలు అందించడం విశేషం..! వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో రూ. 2,575 కోట్ల నిధులతో పనులు అధికారులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు కల్పించారు. 2021-సంలో రూ. 8.17 కోట్లుకు 704 పనులు, 2021-2022 -సంలో రూ. 11.58 గాను 1084 పనులు చేశారు. వాటిలో ఇంకుడు గుంతలు, క్యాటిల్ పౌండ్లు, మొక్కలు నాటే కార్యక్రమం తదితర పనులు చేపట్టారు. వాటికి ఈనెల 18వ తారీకు నుండి 27, 26 తారీకు వరకు క్షేత్రస్థాయిలో పనుల జరిగిన ప్రాంతంలో ఆయా గ్రామాలలో గ్రామ సభల ద్వారా గ్రామస్తులకు పనులు జరిగిన వివరాలను వెల్లడించారు. అనంతరం మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో సామాజిక తనిఖీ

ప్రజావేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజిలెన్స్ అధికారి రమణారెడ్డి, పిడి రామాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అయితే క్షేత్రస్థాయిలో జరిగిన పనులు సక్రమంగా విచారణ చేయకపోవడంతో రికవరీని నామమాత్రంగా దించినట్లు ఈ ప్రజా వేదిక ద్వారా తనిఖీకి వచ్చిన అధికారులు ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. రికవరీ పంచాయతీలు... అప్రాచెరువు రూ. 5,685, నల్లబోయినపల్లి రూ. 2వేలు, డి.చెర్లోపల్లి రూ. 315, పోట్లమర్రి రూ. 1వెయ్యి, బత్తలపల్లి రూ. 2,500, తంబాపురం రూ. వెయ్యి, సంఘాల రూ. 3వేలు, మాల్యవంతం రూ. 2వేలు రికవరీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. రికవరీ లేని గ్రామాలు... దంపెట్ల, ఓబులాపురం, గరిశనపల్లి, సంజీవపురం గ్రామపంచాయతీలో అవకతవకలు జరగలేదని నివేదికలు ఉన్నతాధికారులకు తనిఖీ అధికారులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వనజాశ్రీనివాస్, ఎంపీడీవో సాయి మనోహర్, ఏపీవోలు శ్రీనివాస్ రెడ్డి, ఆదెప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన

విశాలాంధ్ర-సోమందేపల్లి: కలలుగన్న గ్రామ స్వరాజ్యమే మన ప్రభుత్వ లక్ష్యమని వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల వద్దకే పాలన ప్రజల కాయ కష్టాలు తీర్చినప్పుడే

ప్రజాభివృద్ధి జరుగుతుందని, ప్రజలకు మంచి పాలన అందించిన వారమవుతామని, నినాదంతో కడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మారుతి నగర్ కాలనీలో గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డ్ మెంబర్ ఆశాబి, స్థానిక సర్పంచ్ గంగాదేవి నరసింహా మూర్తి, వైస్ సర్పంచ్ వేణుగోపాల్ ఆహ్వానిస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అశోక్ కుమార్ ,ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, కన్వీనర్ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకట్ నారాయణ రెడ్డి ,సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి ,వైస్ సర్పంచ్ వేణుగోపాల్, కొత్తపల్లి ,మాగే చెరువు ఉపసర్పంచ్ మారుతి ,ఎంపీటీసీ పూజారి ఈశ్వరయ్య, వార్డు మెంబర్ ఆశాభి ,హిమావళి ,ఎల్లారెడ్డి డీలర్ బాబు రవీందర్ రెడ్డి ,నల్లప్ప, కంబాలప్ప ,శ్రీరాములు ,టౌన్ కన్వీనర్ మహేష్ రెడ్డి ,శంకర్ రెడ్డి ,వార్డ్ మెంబర్ అంజనమ్మ లక్ష్మి రెడ్డి, తదితర వైయస్సార్ పార్టీ నాయకులు అభిమానులు వాలంటీర్లు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

నేటి నుంచి విగ్రహ పూజా మహోత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని మార్కెట్ వీధిలో గల శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఈనెల 30వ తేదీ నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు భక్త మార్కండేయ స్వామి నూతన ఉత్సవ విగ్రహ పూజా మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు శ్రీ పద్మశాలీయ బహుత్తమ సంఘం కమిటీ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు జక్కా చిన్న సింగరయ్య, జింక రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి జింక చిన్నప్ప, కోశాధికారి పోరాల్ల పుల్లయ్యను తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ప్రతిరోజు ప్రధాన అర్చకులు శ్రీవత్స చే పూజలు, సేవకుడు పడిగ రాజు వెంకటేశ్వర బాబు అండ్ సన్స్ వారిచే కూడా ఉంటాయన్నారు. 30వ తేదీ ఉదయం విశ్వకేశన ఆరాధన, పుణ్యాహ వాచనం, అంకురార్పణం తదితర పూజలు, డిసెంబర్ 1వ తేదీన రక్షాబంధన పూజ, పంచగవ్య ఆరాధనం, అగ్ని మతనం, కుంభ స్థాపనం ఉక్త హెూమాలు తదితరాలు, రెండవ తేదీన అగ్ని ప్రణయ న%శీ%, ఆదివాల హెూమములు, నవగ్రహ గణపతి హెూమములు , కలశ శోభాయాత్ర తదితరాలు, మూడవ తేదీ అగ్ని ప్రణయనం, కుంభారాదనం, విగ్రహ స్థాపనం, యాగశాల వైదిక కార్యక్రమాలు, నాలుగవ తేదీన విశ్వకేశన ఆరాధనం, మహా పూర్ణాహుతి కుంభ ప్రదక్షణం, కుంబాభిషేక, కుంభ వాహనం, అన్న సంతర్పణ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతిరోజు శ్రీ అన్నమయ్య సేవా మండలి వారి ఆధ్వర్యంలో పోరాల్ల పుల్లయ్య, శిష్య బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

వైకుంఠ రథానికి విరాళం

విశాలాంధ్ర-గోరంట్ల: మండల పరిధిలోని ప్రజలు ఎవరైనా మృతి చెందితే స్మశాన వాటికకు తీసుకెళ్లేందుకు ప్రజలు ఇబ్బంది పడకుదన్న ముఖ్య ఉద్దేశ్యం తో గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజనాగేనాయక్, పంచాయతీ కార్యదర్శి సతీష్ లు వైకుంఠ రథం కొనుగోలు చేయడానికి రూ 20 లక్షల

పైన అవుతుందని, దాతలు ముందుకు వచ్చి విరాళం అందజేయాలని తెలుపగ గోరంట్ల పంచాయతీ గుమ్మయ్యగారి పల్లి గ్రామానికి చెందిన మోటర్ల సుధాకర్ రెడ్డి తన వంతు సాయంగా రూ 20 వేళ నగదును పంచాయతీ కార్యాలయంలో(సిరికల్చర్ ఆఫీస్) మంగళవారం పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ మండలంలోని ఎవరు మృతి చెందిన వైకుంఠ రథాన్ని వినియోగించుకోవచ్చని, 2023 జనవరి 15 కి వైకుంఠ రథాన్ని కొనుగోలు చేసి మండల ప్రజలకు అందుబాటులో ఉంచుతామని, వైకుంఠ రథం కొనుగోలు సహాయార్థం ఇంకా ఎవరైనా దాతలు ముందుకు రావాలని కోరారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-ఎన్‌పికుంట: మండల వైఎస్ఆర్సిపి బీసీ నేత బాలకృష్ణ నాయుడు, జిల్లా స్థాయి క్రీడా పోటీలలో భాగంగా హిందూపురంలో అండర్ 17 విభాగంలో జరిగిన వాలీబాల్ క్రీడ పోటీలలో ఎన్ పి కుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బీసీ నేత బాలకృష్ణ నాయుడు క్రీడాకారుడిని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారులకు జెర్సీ తో పాటు క్రీడా పోటీల్లో పాల్గొనడానికి రూ.5000 నగదును అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపాల్ నాయక్, పిడి షఫీ, ఉపాధ్యాయులు మురళి, షఫీ పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం

విశాలాంధ్ర-తనకల్లు: ఎన్నికలకు ముందు మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్రలో ప్రజల కష్టాలు అవసరాలు తెలుసుకుని అవసరాలకు ఆసరాగా నిలబడడమే కాక పేదల

జీవితాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం అని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డాక్టర్ ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు వంకపల్లి కడపల వారి పల్లి దే గాని వారి పల్లి కుంట మరువ తదితర గ్రామాల్లో డబ్బులతో పూలమాలలతో బాణాసంచాలతో హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ ఏవైనా సమస్యలుంటే అక్కడికక్కడే ఉన్న అధికారులతో పరిష్కరిస్తూ ముందుకు సాగారు. మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో పూల నరసింహులు, ఈవోపీఆర్డి ఆనందయ్య, ఆర్ఐ మల్లికార్జునరావు, ఎస్సై రాంభూపాల్ యాదవ్, సర్పంచులు సరస్వతి, చిన్నపరెడ్డి, నాగేంద్ర, అశోక్ రెడ్డి, ఎంపిటిసిలు శ్రీనివాసులు, ప్రభాకర్ రెడ్డి హిమదర్ రెడ్డి, శ్రీనివాసులు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రామ్ దేశాయ్, రామానుజన్ రెడ్డి, రాజశేఖర్, కొండా మల్లికార్జున, మైనార్టీ నాయకులు బాబా ఫక్రుద్దీన్, రహంతుల్లా, ఐస్ త బ్రోజ్,కో ఆప్షన్ నెంబర్ బాబు, మండలాధికారులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని మైలేపల్లి గ్రామంలో ఉన్న కరుణ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసినట్టు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. చలికాలంలో ఆశ్రమంలో ఉన్న వృద్ధులు ఇబ్బంది పడుతున్నందున వాటిని గుర్తించి 15 మందికి దుప్పట్లు వాకర్లు పంపిణీ చేశామన్నారు. గతంలో ఈ ఆశ్రమంలో పలుమార్లు బియ్యము, నిత్యవసర వస్తువులు, బట్టలు పంపిణీ చేశామన్నారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బేకరీ నాయుడు, రామాంజనేయులు, మీడియా కోఆర్డినేటర్ సాయి ప్రసాద్, జస్వంత్, రమేషు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్,కో కన్వీనర్ల నియామకం

విశాలాంధ్ర-రొళ్ల: మండల వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ గా టి.డి పల్లి గ్రామానికి చెందిన మహంతేష్‌ను, కో కన్వీనర్లుగా కొడకార్లగుట్ట గ్రామానికి చెందిన ఆంజనేయులు మరియు హుణసేకుంట గ్రామానికి చెందిన ఆనంద్, బీసీ వర్గానికి చెందిన మల్లేష్, చిత్తయాదవ్ లను నియమించినట్లు మహంతేష్ అంజి ఆనంద్ తెలిపారు. పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డికి, మడకశిర శాసనసభ్యులు డాక్టర్ ఎం.తిప్పేస్వామికి, మండల వైకాపా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో పదవులను ఎంపిక చేయడంతో పార్టీ కోసం మరింత కృషి చేస్తామని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లి సోషల్ మీడియా వేదికగా పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసే విధంగా పనిచేస్తామని తెలియజేశారు.

స్ప్రింగ్ పైపుల దొంగలు అరెస్టు

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండల పరిధిలో వివిధ గ్రామాలలో స్ప్రింక్లర్ల, పైపులు కేబుల్ వైరు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు దొంగలను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు మేరకు మండలంలోని వెంకటంపల్లి, దామాజు పల్లి గ్రామాలలో పంట పొలాల్లో ఉన్న స్ప్రింక్లర్ పైపులను, కేబుల్ వైరును దొంగతనాలకు గురైనట్లు బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. దీంతో మంగళవారం ఎస్సై సిబ్బందితో కలిసి హైవేలో వాహనాలు తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో ఓ అప్పి ఆటో స్పింకులర్ పైపులు, కేబుల్ వైరు తో ఎన్ ఎస్ గేట్ వైపు నుండి కర్ణాటకకు వెళుతుండగా పోలీసులు అనుమానం వచ్చి వాహనాన్ని ఆపి తనిఖీ చేయడానికి వెళ్లారు. ఆటోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు పారిపోతుండగా పోలీసులు చుట్టుముట్టి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు నేరాన్ని అంగీకరించారు. బుక్కపట్నం మండలం, క్రిష్ణాపురం గ్రామానికి చెందిన సాకే లక్ష్మినారాయణ, పాము నారాయణస్వామి, పాము అక్కులప్ప లను అరెస్టు చేసి వారి వద్ద నుండి స్ప్రింకర్ పైపులను కేబుల్ వైరును స్వాధీన పరుచుకోవడం జరిగిందన్నారు. నిందితులను ధర్మవరం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు

క్రీడా సామాగ్రి అందజేత

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం జిల్లా క్రీడా సాధికార సంస్థ ఆధ్వర్యంలో హాకీ క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని,శ్రీ సత్య సాయి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జగన్నాథరెడ్డి ఆధ్వర్యంలో 25 హాక్ స్టిక్కు, నాలుగు గోల్ కీపర్ కిట్లు, 40 బాల్స్ లతోపాటు ఇతర క్రీడా సామాగ్రిని వారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హాకీ క్రీడలకు ధర్మవరం మంచి పేరుగాంచిందని, పుట్టినిల్లు లాంటిదని తెలిపారు. హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు అనంతపురం జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి బంధనాదం సూర్య ప్రకాష్, శ్రీ సత్య సాయి జిల్లా హాకీ కోచ్ హుసేన్, ధర్మాంబా హాకీ అసోసియేషన్ సహకార దర్శి జెన్నే చంద్రశేఖర్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా దాసిరెడ్డి

విశాలాంధ్ర-రొళ్ళ:మండలంలోని తెదేపా మండల అధ్యక్షుడిగా దాసిరెడ్డి తెదేపా మండల ప్రధాన కార్యదర్శిగా జి.కే ఈరన్న నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జిగా సిద్ధగంగప్పను నియామకం పార్టీ అధిష్టానం సానుకూల

నిర్ణయం అన్నారు వారు మాట్లాడుతూ మండలంలోని తెదేపా అభివృద్ధికి తమ వంతు సాయి శక్తుల కృషి చేస్తామని తెలిపారు తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుఃనాయుడు, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు అలాగే తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి గారికి ధన్యవాదాలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈడిగ బి సి సాధికారిత అధ్యక్షుడి ఎన్నిక

విశాలాంధ్ర-పుట్టపర్తి : సత్య సాయి జిల్లా ఈడిగ బీసీ సాధికారిక అధ్యక్షునిగా పుట్టపర్తి లోని ఈడిగ నీళ్ల రమణ గౌడ్ ఎంపికయ్యారు. ఈ మేరకు టిడిపి రాష్ట్ర బీసీ అధ్యక్షుడు కోళ్ల రవీంద్ర ఈడిగ సాధికారిత రాష్ట్ర అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్ నుంచి మంగళవారం నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను పార్టీ

ఆవిర్భావం నుంచి టిడిపి అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. తన పైన నమ్మకంతో ఈ పదవికి ఎంపిక చేసినందుకు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, నారా లోకేష్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చన్నాయుడు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బి కె పార్థసారధికి, అన్నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. జిల్లాలోని ఈడిగ కులస్తుల హక్కుల కోసం, గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, టిడిపి అభివృద్ధి కోసం పాటుపడతానని చెప్పారు.

పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సైన్స్, ఆర్ట్ ఎగ్జిబిషన్ ప్రధానోపాధ్యాయులు రఘునాథ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 70 మంది విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది. ప్రదర్శనలో అత్యున్నతమైన మొదటి మూడు ప్రాజెక్టులను జిల్లా స్థాయిలో జరిగే ప్రదర్శనలకు ఎంపిక చేశారు. ఆర్ట్ టీచర్ నవీనా తాజ్, ఉపాధ్యాయులు విజయ భాస్కర్, ఇమ్రాన్, చంద్రమోహన్, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలో దొరిగిల్లు రోడ్డులో ఉన్న శ్రీ పంచ గిరీష అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమానికి ధర్మవరం మాజీ శాసనసభ్యుడు గోనుగుంట్ల సూర్యనారాయణ మేరకు మంగళవారం నితిన్ సాయి కన్స్ట్రక్షన్ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ రెడ్డి 40 వేల రూపాయలు అన్నదాన కార్యక్రమానికి దేవస్థాన సభ్యులకు విరాళంగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ నారాయణస్వామి, మర్తాడు సత్యనారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.